### అడల్ట్స్ ఓన్లీ కథ A

# టచ్

మోహనరెడ్డి

శనివారం రాత్రి పది గంటలైంది.

కాలింగ్ బెల్ మోగింది.

వెంటనే తలుపుతీసింది శోభ.

లోపలికి వచ్చాడు విశ్వనాధ్. దూరప్రయాణం చేసి రావడం వల్ల అతని ముఖం అలసటగా ఉంది.

చిరునవ్వుతో అతని చేతిలో నుండి బ్యాగ్ అందుకుంది.

''స్నానం చేస్తారా? వేడినీళ్ళు సిద్ధంగా ఉన్నాయి''

''ఊఁ''

స్నానం చేశాక ఫ్రెష్‌గా, హాయిగా అనిపించిందతనికి.

''పిల్లలు నిద్రపోయారా?'' లుంగీ కట్టుకుంటూ అడిగాడు.

''మీకోసం ఎదురు చూసి చూసి కొద్దిసేపటి క్రితం పడుకున్నారు'' చెప్పింది శోభ.

పిల్లల గదిలోకి వెళ్ళాడు. నిద్ర పోతున్న ప్రణ తను, పవన్‌ను ప్రేమగా స్పృశించాడు.

చిరునవ్వుతో అతన్ని గమనిస్తోందామె.

''భోజనం చేద్దాం రండి''

డైనింగ్ టేబిల్ మీద ఇద్దరికీ పళ్ళాలలో వడ్డించింది.

''నువ్వు ఇంకా భోజనం చేయలేదా? నేను రావడం లేటవుతుందని తెలుసుకదా! పిల్లలతోపాటు నువ్వు కూడా తింటే బాగుండేది కదూ!'' అన్నాడు.

అతనికి తెలుసు. తనతో కలిసి భోజనం చేయడం ఆమెకిష్టమని. తాను వస్తానన్న రోజున ఎంత ఆలశ్యమైనా తన కోసం ఎదురుచూస్తూ ఉంటుందని.

ఇద్దరూ భోజనం చేశారు.

వంటగది సర్ది తలుపులన్నీ వేసి ఉన్నాయో లేదో చూసి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళింది శోభ.


మంచం మీద వెనక్కు ఆనుకుని కూర్చున్నాడతను.

టైమ్ చూసింది శోభ. రాత్రి పదకొండు గంటలైంది.

మల్లెపూల చెండు అతని చేతికందించింది. ఆమె జడలో తురిమాడు.

అతని ఒడిలో తల పెట్టుకుని పడుకుంది. భర్త సాన్నిధ్యంలో నిశ్చింతగా, హాయిగా ఉందామెకు.

తన ఒడిలో పడు



## కొత్త అందం

'రాను రానంటూనే' తెలుగుతెరకొచ్చిన సదా కొత్త అందంతో మెరిసిపోతోంది. 'జయం'తో టాలీవుడ్ తెరంగేట్రం చేసిన ఈ భామ ఇప్పుడు ఇవివి తనయుడు ఆర్యన్‌తో కలిసి 'లీలామహల్ సెంటర్' సినిమాలో కన్పించనుంది. 'ఈ చిత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. అందర్నీ ఆలోచింపచేస్తుంది' అంటోంది సదా. అన్నట్టు ఈ చిత్రానికి దేవీశ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూర్చడం కూడా ప్లస్ పాయింట్ అవుతుందంటున్నారు. చూద్దాం. సదా మెరుపులు ఎలా ఉంటాయో!



కున్న భార్యను సంతోషంగా, తృప్తిగా చూస్తున్నాడతను.

విశ్వనాధ్ చేయి ఆమె ముంగురులను నిమురుతోంది. ఆ నిశ్శబ్దం చాలా బావుంది వారిద్దరికీ.

''అలసటగా ఉందా? ప్రయాణం చేసి వచ్చారు కదా! పడుకోండి'' అతని ఒడిలో నుండి లేవబోయింది.

ఆమెను వారించాడు. ''ఊహు! అలసట అనిపించడం లేదు. ఫర్వాలేదు పడుకో. నిన్ను చూడగానే, నీ చేతి వంట తినగానే అలసట మాయమైంది'' ఆమె తలను ఇష్టంగా తన కాలిమీద అలాగే పెట్టుకున్నాడు.

ఆత్మీయతతో కూడిన అతని స్పర్శకు, మాటతీరుకు శోభ కళ్ళలో నీళ్ళు ఉబికి వచ్చాయి.

తన కళ్ళలోని తడిని అతను గమనించకూడదన్న భావంతో కళ్ళు మూసుకుంది.

ముచ్చటైన సంసారం వారిది. అవగాహనతో కూడిన దాంపత్యం.

ఇద్దరూ ఉద్యోగం చేస్తున్నారు. ఒకరి ఇష్టాలను మరొకరు అర్థం చేసుకుంటూ, మానసికంగా ఎంతో దగ్గరైన అపురూప బంధం వారిది.

మూడు వందల కిలోమీటర్ల దూరానికి ట్రాన్స్‌ఫరైంది అతనికి.

ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం లేని ఉద్యోగం ఆమెది. శోభను, ఏడేళ్ళ పాపను, అయిదేళ్ళ బాబును వదిలి తప్పనిసరి పరిస్థితుల్లో అతను ఒంటరిగా వెళ్ళాల్సి వచ్చింది.

అప్పటివరకు ఆనందంగా గడిచిన వారి వైవాహిక జీవితంలో వచ్చిన అనుకోని మార్పు అది.

నెలకు ఒకసారి వచ్చి రెండు, మూడు రోజులు భార్యాబిడ్డలతో గడిపి వెళుతున్నాడతను.

గత ఆరు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

కళ్ళు తెరిచి భర్త వైపు చూసింది శోభ.

''నిద్ర రావడం లేదా?'' అడిగింది.

''ఊహు! ఇప్పుడు నిద్ర రాదు. ఈ రాత్రి అంతా నీతో ఆనందంగా గడపాలనుకుని ఇందాక బస్సులో ప్రయాణం చేస్తూ నిద్రపోయాను'' విశ్వనాధ్ గొంతులో అల్లరి తొంగి చూసింది.

అతని చేతులు ఆమె శరీరంపై నెమ్మదిగా కదులుతున్నాయి. ''అబ్బాయిగారికి మూడ్ వచ్చేసిందా?'' నవ్వింది శోభ.

వైణికుడు వీణను శృతి చేస్తున్నట్లుగా అతని చేతులు ఆమెను మృదువుగా స్పృశిస్తున్నాయి.

తన ఒడిలోని ఆమె తలను దిండు మీద ఉంచి చేరువగా పడుకున్నాడు. అతన్ని దగ్గరగా హత్తుకుందామె.

ఒకరిలో ఒకరు మరింతగా ఒదిగిపోయారు ఆ దంపతులు.

ఆదివారం ఉదయం నిద్రలేచిన వెంటనే పిల్లలు తండ్రిని చూసి కేరింతలు కొట్టారు.

ఆ రోజు చాలా త్వరగా గడిచిపోయింది. ముద్దు ముద్దు మాటలతో అతనికి బోలెడు కబుర్లు చెప్పారు పిల్లలు. వారు చెప్పే మాటలు వింటూ మురిసిపోయాడు రోజంతా.

సోమవారం ఉదయం యధావిధిగా పిల్లల్ని తయారు చేసి స్కూలుకు పంపింది శోభ.

''ఈరోజు ఆఫీసుకు వెళ్ళవా?'' తాపీగా పనులు చేసుకుంటున్న శోభను అడిగాడు.

''ఊహు! ఈరోజు మీతో చాలా మాట్లాడాలి. అందుకే సెలవు పెట్టాను'' చెప్పింది.

స్నానం చేసి వచ్చి చీర కుచ్చెళ్ళు పెట్టుకుంటూ తలెత్తి చూసింది.

ఆమెను పరిశీలనగా చూస్తున్నాడు విశ్వనాధ్.

అతని ముఖంలో చిరునవ్వు. ఆ చిరునవ్వు వెనుక అమితమైన బాధ ఉందని ఆమెకు తెలుసు. ఈరోజు రాత్రి మళ్ళీ అతను ఊరికి బయల్దేరాలి.

'మరో నెల రోజుల తర్వాత మళ్ళీ కలుసుకుంటాం' మనసులో అనుకున్నాడు. అతని ముఖంలో బాధ రేఖామాత్రంగా కనిపించి మాయమైంది.

టిఫిన్ చేశాక తీరుబడిగా కూర్చున్నారు ఇద్దరూ.

''మీరు దగ్గర లేకపోవడం వల్ల పిల్లలు బాగా ఫీలవుతున్నారు. పదిరోజుల క్రితం ప్రణీతకు జ్వరం వచ్చింది. ఆ జ్వరంలో మీ గురించి చాలాసార్లు అడిగింది. ఫోన్‌లో ఈ విషయం చెబితే మీరు కంగారుపడతారని చెప్పలేదు. బాధ్యత గల ఉద్యోగం కాబట్టి ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు మీరు సెలవు పెట్టి రావడం కష్టమని చెబితే పిల్లలకు ఎలా అర్థమవుతుంది?

వారం క్రితమనుకుంటాను. డాడీతో కలిసి బయటికి వెళ్ళి ఐస్‌క్రీమ్ తినాలని వుంది అన్నాడు పవన్. తన మనసులో కలిగిన ఆ చిన్న కోరిక గురించి వాడు చెప్పినప్పుడు నాకు కళ్ళలో నీళ్ళు వచ్చాయి. అందుకే వాడు జలుబుతో బాధ పడుతున్నా కూడా నిన్న మీతో కలిసి ఐస్‌క్రీమ్ తింటానని చెబితే నేను వారించలేదు. నాలుగు రోజుల క్రితం ప్రణీతకు స్కూలులో ప్రైజ్ ఇచ్చారు. ఆ ప్రైజ్‌ను మీకు వెంటనే చూపించాలని చాలాసేపు నన్ను విసిగించింది. ఫోన్ చేసి మీతో మాట్లాడించితే గానీ ఊరుకోలేదు'' దుఃఖంతో ఒక నిమిషం మౌనంగా ఉండిపోయింది.

''ప్రతి రోజూ భోజనం చేస్తూ అక్కడ మీరు వేళకు తింటున్నారో లేదో అని ఆలోచిస్తూ ఉండిపోతాను చాలాసేపు. ఇంట్లోను, ఆఫీసులోను పనులు చేసుకుంటూ, పిల్లల అవసరాలు తీరుస్తూ ఒక్క నిమిషం రెస్ట్ లేకుండా ఉన్నా కూడా మీరు దగ్గర లేక

పోవడంతో ఒంటరితనం నన్ను వేధిస్తోంది. పిల్లల ముద్దు మురిపాలు చూసి మురిసిపోకుండా అక్కడ మీరు ఒంటరిగా ఇంకెంత బాధపడుతున్నారో అనే ఫీలింగ్ నన్ను ఎక్కువ వ్యధకు గురిచేస్తోంది'' మనసు విప్పి చెబుతున్న భార్యను తదేకంగా చూస్తున్నాడు విశ్వనాథ్.

''మన ఎనిమిదేళ్ళ వైవాహిక జీవితంలో మీరు నా మీద ఎంతో ఇష్టాన్ని, ప్రేమను చూపేవారు. రోజులు గడుస్తున్నకొద్దీ ఒకరిమీద ఒకరికి ఉన్న ప్రేమాభిమానాలు క్రమేపీ అధికమవుతున్నాయి కానీ తగ్గడం లేదు. అది బహుశా పరిణతి చెందిన మీ సంస్కారంలోని గొప్పదనం కావచ్చు.

రాత్రి పూట మీరు పక్కన లేకపోవడం వల్ల భరించలేనంత ఒంటరితనం అనిపిస్తోంది. మీ స్పర్శలో నేను, నా స్పర్శలో మీరు ఈ ప్రపంచాన్ని మరిచిపోయి మనదైన లోకంలో ఆనందంగా గడపాలి. భార్యాభర్తలు రాత్రిపూట ఒకరి స్పర్శలో మరొకరు సేదతీరడం గొప్ప అనుభూతి అని నాకనిపిస్తోంది. అది కేవలం శారీరక వాంఛ మాత్రమే కాదు, మానసిక అనుభూతి కూడా. సిగ్గు విడిచి చెబుతున్నాను, నాకు రాత్రిపూట మీ స్పర్శ కావాలి. తట్టుకోలేని కామవాంఛతో ఇలా అంటున్నానని మీరు అపోహపడుతున్నారేమో. అది బయోలాజికల్ నీడ్ మాత్రమే కాదు. ఆత్మసంతృప్తికి చెందిన విషయం కూడా'' చెప్పిన మాటనే ఇంకొంత వివరంగా మళ్ళీ చెప్పి ఆపుకోలేని దుఃఖంతో అతని భుజం మీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడిచింది.

భార్యను ఊరడిస్తూ చాలాసేపు అలాగే కూర్చున్నాడు విశ్వనాథ్ నిశ్శబ్దంగా.

మనసులోని భావాలను అతనితో పంచుకున్నాక రిలీఫ్‌గా ఉంది శోభకు.

తన భుజం మీద ఆన్చి ఉన్న ఆమె తలను ఇటువైపు తిప్పుకున్నాడు.

''నువ్వు ఇక్కడ ఎంత ఒంటరితనంతో బాధపడుతున్నావో అంతకు మించిన ఒంటరితనాన్ని అక్కడ నేను అనుభవిస్తున్నాను. పగలంతా ఆఫీసులో నన్ను నేను ఎంతో బిజీగా ఉంచుకుంటాను. రాత్రి అయ్యేటప్పటికి లోన్లీనెస్ తట్టుకోలేపోతున్నాను. అనుకూలవతిమైన భార్య, ముత్యాల లాంటి బిడ్డలు ఉన్న నాకు ఈ శిక్ష ఏమిటి అని నన్ను నేను ఎన్నోసార్లు ప్రశ్నించుకుంటాను. నా ఆదాయంతో నిన్ను, పిల్లలను పోషించుకోగల ఆర్థిక స్థోమత నాకు ఉంది. కానీ ఉద్యోగం చేయడం నీకు ఎంతో ఇష్టమని నాకు తెలుసు. మన మొదటి రాత్రి నువ్వు ఈ విషయం గురించి చెప్పడం, నేను నీకిచ్చిన వాగ్దానం ఇంకా నాకు గుర్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోను నీ చేత ఉద్యోగం మాన్పించనని ఆ రోజు నేను ప్రామిస్ చేశాను. అందుకే మనసులో బాధగా ఉన్నా కూడా అక్కడ ఒంటరిగా జీవితం గడుపుతున్నాను. ఇందాక నువ్వన్నావు చూడు, నా స్పర్శ కావాలి అని. నేను కూడా అలాగే నీ స్పర్శ కోసం తహతహలాడుతూ లోన్లీగా కాలం గడుపుతున్నాను.

ఆ సమయంలో నన్ను నేను ఎలా ఓదార్చుకుంటానో తెలుసా?

మనం వేర్వేరు చోట్ల ఉద్యోగం చేస్తున్నా కనీసం నెలకొకసారి కలుసుకుని రెండు రోజులు ఆనందంగా గడుపుతున్నాము. కానీ వేల మైళ్ళ దూరంలో ఉంటున్న భార్యాభర్తల గురించి, భార్యాబిడ్డలకు దూరంగా ఉంటూ దేశ రక్షణకు నిరంతరం పనిచేసే సైనికుల గురించి ఆలోచిస్తాను. వాళ్ళతో పోలిస్తే మనం చాలా బెటర్ అనిపిస్తుంది.

మరో రెండేళ్ళపాటు మనం ఇలా దూర దూరంగా ఉండక తప్పదు. గత వారంలో మా జనరల్ మేనేజర్‌ను కలిసి నా ట్రాన్స్‌ఫర్ గురించి అడిగాను. కనీసం మరో రెండు సంవత్సరాలు నేను అక్కడ పని చేయక తప్పదని, ఈ విషయంలో తాను ఎలాంటి సహాయం చేయలేనని ఆయన చెప్పారు. టర్మ్ పూర్తయ్యేవరకు మనం ఇలా కాలం గడపక తప్పదు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్న నేటి సమాజంలో ఎందరో దంపతులు ఎదుర్కొంటున్న సమస్య ఇది'' బాధగా కళ్ళు మూసుకున్నాడు తను.

''మీరక్కడ, నేను, పిల్లలు ఇక్కడ ఉండడం వల్ల మనం నలుగురం సంఘర్షణకు గురవుతున్నాము. నా ఉద్యోగం వల్లనే మనం ఇలా బాధపడుతున్నాము. అందుకే దీనికి పరిష్కారం ఆలోచించాను'' చెప్పింది. ప్రశ్నార్థకంగా చూశాడు.

''మా ఆఫీసులో కొత్తగా స్పెషల్ లీవ్‌కు అవకాశం కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేశారు. ఈ స్కీమ్ కింద రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు స్పెషల్ లీవు తీసుకోవచ్చు. మీకు అక్కడ టర్మ్ పూర్తయ్యేవరకు రెండేళ్ళపాటు నేను స్పెషల్ లీవ్ తీసుకుంటాను.'' ''థాంక్యూ. థాంక్యూ వెరీమచ్'' ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు.

''మరో పదిహేను రోజుల్లో పిల్లల పరీక్షలు పూర్తవుతాయి. పరీక్షలైన వెంటనే పిల్లల్ని తీసుకుని అక్కడికి వచ్చేస్తాను. వేసవి సెలవుల తర్వాత ఇద్దరినీ అక్కడ స్కూలులో జాయిన్ చేద్దాం. నా ఆలోచన మీకు నచ్చిందా?'' అడిగింది.

అతని కళ్ళలో సంతోషం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

భార్యా బిడ్డలతో కలిసి ఆనందంగా గడప బోతున్నానన్న అపురూపమైన భావన అతనిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఆమె చేతిపై గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.



''నువ్వు తీసుకున్న ఈ నిర్ణయం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది'' చెప్పాడతను. ఆమె చేయి ఇంకా అతని చేతుల్లోనే ఉంది.

భర్త ముఖంలో కనిపించిన సంతోషం అతని స్పర్శ ద్వారా ఆమెలో కూడా ప్రవహించి శోభ అందాన్ని, ఆనందాన్ని రెట్టింపు చేసింది. కాంతివంతంగా మెరుస్తోన్న ఆమె కళ్ళలోని చిరునవ్వు చూస్తూ భార్య మెడ మీద పెదవులతో స్పృశించాడు ఆర్తిగా.

☆

## మధురం

కొన్ని మాటలు మనస్సుకి హాయినిస్తాయి. అందులోనూ తమ అభిమాన తారల స్టేట్‌మెంట్లు ఇంక ఆనందాన్నిస్తాయి. అభిషేక్ ఆమధ్య ఇచ్చిన కితాబు అమీషాని నిలువనీయడం లేదు. ఇదిలా తన రెమ్యూనరేషన్‌ని బాగా పెంచేసిన అమీషా గురించి అంతా అదో ఇదిగా చెప్పుకుంటున్నారు. అవకాశం వచ్చినప్పుడు పెంచుకోవడం తప్పు కాదని ఆమె సన్నిహితులు అంటూంటే ఇలా అయితే అవకాశాలెలా వస్తాయని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోమని పెద్దలు చెప్పిన మాటని ఆమె అక్షరాలా పాటిస్తున్నట్టుంది.